



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

గురువారం 27 నవంబర్ 2025 పేజీలు 8






## నేటి నుంచి నామినేషన్లు

- 174 పంచాయతీల్లో ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
- ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ 29న నామినేషన్ల స్వీకరణకు తుది గడవువు, 30న నామినేషన్ల పరిశీలన,
- డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ
- డిసెంబర్ 11న పోలింగ్, అదేరోజు ఓట్ల లెక్కింపు, తుది ఫలితాలు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : మొదటి విడతలో షాద్‌నగర్, రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్‌లోని 174 పంచాయతీలు, 1,530 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు

మిగతా 2లో

## రిజర్వేషన్లలో గందరగోళం..!

- కౌకుంట్లలో ఎస్సీలకు, ఆమనగల్లులో బీసీలకు అన్యాయం
- ఆశలు వదులుకున్న ఆశావహులు, న్యాయం కోసం కోర్టును ఆశ్రయం







రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో గందరగోళం ఏర్పడింది. సర్కారు జారీ చేసిన మార్గదర్శకాలకు విరుద్ధంగా జిల్లాలో కొన్ని చోట్ల ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు ఆరోపణలొస్తున్నాయి. ఎస్సీలు, ఎస్టీలు ఒక్కరు లేని చోట కూడా ఆ వర్గాలకు స్థానాలు రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్సీలు ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం, బీసీలు ఉన్న చోట ఎస్సీలకు,

మిగతా 2లో

### రిజర్వేషన్లలో అన్యాయం జరిగింది



తలారి మహేందర్, మాజీ వార్డు సభ్యుడు, కౌకుంట్ల గ్రామం

కౌకుంట్ల గ్రామంలో595 మంది ఎస్సీ ఓటర్లు ఉన్నారు. ఎస్సీలు కేవలం 32 మంది ఉన్నట్లు అధికారులు తప్పుడు నివేదికలు అందించారు. మా గ్రామంలో 10 వార్డు స్థానాలు ఉండగా కనీసం ఒక్క స్థానం కూడా ఎస్సీకి రిజర్వ్ కాలేదు. ఇది అన్యాయం. ఎస్సీ ఓటర్ల ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి. జరిగిన అన్యాయంపై కోర్టును ఆశ్రయించాను.

## స్థానిక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని






వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (నవంబర్ 26): 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు -కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ... 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. రిజర్వేషన్లు, విడతల వివరాలు పోలింగ్ కేంద్రాలు, జియో లోకేషన్, టి ఈ పోల్ పోర్టల్ లో నమోదు చేయాలని, పోర్టల్ లో గ్రీవెన్స్ ఫ్లాట్ ఫామ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ద్వారా తెలుపబడిన ఫిర్యాదులను 3 రోజులలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా

మిగతా 2లో

## రాజ్యాంగమే మన రక్ష... సేవే మన లక్ష్యం

- మేడ్చల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్, 26):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి మరియు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగ ప్రవేశికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం నిర్దేశించిన న్యాయం, స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలను కాపాడుతూ ప్రజాసేవకు అంకితం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతిజ్ఞలో భాగంగా,... భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుటకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడానికి, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వేచ్ఛను పరిరక్షించేందుకు సంకల్పిస్తామని అధికార యంత్రాంగం ప్రమాణం చేసింది. అలాగే, స్థితిగతులు, అవకాశాల్లో సమానత్వాన్ని కల్పిస్తూ, వ్యక్తిత్వ గౌరవం, జాతీయ సమైక్యతను సంరక్షించడమే తమ పాలన నిబద్ధత అని ఈ సందర్భంగా ప్రతిజ్ఞలో ఉద్ఘాటించారు. నాటి రాజ్యాంగ పరిషత్ నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ప్రజలకు సమర్పించిన స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

# నేటి నుంచి నామినేషన్లు

**మొదటిపేజీ తరువాయి...**

సర్పంచ్, వార్డు సభ్యులు వారి నామినేషన్లను సమర్పించవచ్చు. నవంబర్ 29 తేది సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తారు. నవంబర్ 30న నామినేషన్ పత్రాలను పరిశీలిస్తారు. వీటిపై డిసెంబర్ 1న వినతులను స్వీకరిస్తారు. డిసెంబర్ 2వ తేదీనా ఆయా దరఖాస్తులను పరిష్కరిస్తారు. డిసెంబర్ 3వ తేదిన నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. అదే రోజు అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. మొదటి విడత సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్న ఒంటి గంట వరకు పోలింగ్ ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కిపు ప్రక్రియ చేపడుతారు. ఫలితాల వెల్లడితో పాటు ఉప సర్పంచ్ ఎన్నికను సైతం నిర్వహిస్తారు. సాయంత్రం వరకు తుది ఫలితాలు ప్రకటిస్తారు.

**పోటీ చేసే అభ్యర్థులకు నిబంధనలివే..**

నామినేషన్ వేసే వ్యక్తి 21 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి. అభ్యర్థితో పాటు ప్రతిపాదకుడు సంతకం చేసిన నామినేషన్ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలి. ప్రతిపాదకుడు కచ్చితంగా సంబంధిత వార్డు ఓటరు జాబితాలో ఓటరుగా నమోదై ఉండాలి. అభ్యర్థి, ప్రతిపాదకుడు ఇంటి టాక్స్ చెల్లించి గ్రామ పంచాయతీ నుండి నో డ్యూ సర్టిఫికెట్ తీసుకోవాలి. డిపాజిట్ రుసుము సర్పంచ్ అభ్యర్థికి రూ. 2 వేలు, వార్డు అభ్యర్థికి రూ.500 చెల్లించాల్సి ఉంటుంది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధ్రువీకరణ ఇవ్వాలి లేదంటే నామినేషన్ ఫారంలోని పార్ట్-3లో డిప్యూటీ తహసీల్దార్ సంతకం చేయించాలి. రిజర్వుడు కేటగిరి అభ్యర్థుల డిపాజిట్ రుసుము సర్పంచ్ అభ్యర్థికి రూ. వేయి, వార్డు అభ్యర్థికి రూ.250 చెల్లించాలి. ఇద్దరు సాక్షులు స్వీయ ధృవీకరణ అన్ని గడులు పూరించి ఇవ్వాలి. రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఎన్నికల ఖర్చు ఖాతా నిర్వహిస్తానని చెప్పే డిక్లరేషన్‌పై సంతకం చేసి ఇవ్వాలి. అభ్యర్థి తన గుర్తింపు కార్డు కొరకు ఫోటోను సమర్పించాలి. స్క్రూటీని రోజున నిర్ణీత సమయానికి రిటర్నింగ్ ఆఫీసర్ ఎదుట హాజరు కావాలి. ఈ నింబంధనలను అన్నింటినీ కచ్చితంగా పాటించాలి.

**ఇవి తప్పనిసరి..**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ పత్రంతో పాటు అభ్యర్థి ఫోటో, కుల, ఆధాయ ధ్రువీకరణ, నో డ్యూస్, బర్త్ సర్టిఫికెట్, బ్యాంకు అకౌంట్ నెంబర్ జతచేయాల్సి ఉంటుంది. అఫడవిట్‌లో అభ్యర్థి అభ్యర్థి, ఇద్దరు సాక్షుల సంతకం ఉండాలి.

**ఫేజ్-1లో ఎన్నికలు జరిగే..**
**మండలాలు, పంచాయతీలు, వార్డు స్థానాలివే**
**షాద్‌నగర్, రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్‌లో**

| మండలం | పంచాయతీలు | వార్డులు |
|---|---|---|
| కొత్తూరు | 12 | 110 |
| నందిగామ | 19 | 170 |
| కేశంపేట్ | 29 | 260 |
| కొందుర్గు | 22 | 186 |
| చౌదరిగూడ | 24 | 204 |
| ఫరూక్‌నగర్ | 47 | 410 |
| శంషాబాద్ | 21 | 190 |
| మొత్తం | 174 | 1530 |

**మంచి ముహూర్తాలు లేవు.. నామినేషన్ ఎలా? .**

ఈనెల 26 నుంచి శుక్ర మౌఢ్యం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో పెళ్లిళ్లు, గృహ ప్రవేశాలు, వాన కొనుగోళ్లు, మిగతా కొత్త పనులు ప్రారంభించడం అశుభం. అయితే సర్పంచ్ ఎన్నికల నగరా మోగింది. అయితే నామినేషన్లకు అభ్యర్థులు శుభముహూర్తం చూసుకొని మరి నామినేషన్ వేయడం చూస్తూ ఉంటాం. శుక్రమౌఢ్యం కారణంగా సర్పంచ్ అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. ఫిబ్రవరి 17 వరకు మూఢాలు ఉండటంతో నామినేషన్లు వేస్తే ఫలితం ఉంటుందా? లేదా అనే భయాందోళనలో ఉన్నారు. అభ్యర్థులు మంచి ముహూర్తాలు ఎప్పుడు? అనే దానిపై పండితుల వద్దకు పరుగులు తీస్తున్నారు.

## ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం..

### జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణపై వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ నిబంధనలపైపూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావువలేకుండా నిబంధనలను విధిగా పాటించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనేరాజకీయ పార్టీలకుసంబధించి హోర్డింగ్‌లు, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందని తెలిపారు.

**బ్యాలెట్ బాక్స్‌లు సరిచూసుకోవాలి..**

బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సమాగ్రిని జాగ్రత్తగా సరిచూసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. సర్పంచ్ వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరో మారు పరిశీలించుకోవాలన్నారు.



పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వం వహించరాదని తెలిపారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షించాలని చెప్పారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోదించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరుజాబితానుమరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, తప్పిదాలకు తావు లేకుండావుకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లను స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటీని, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్, నోడల్ అధికారులు, ఎంపిడీవోలు పాల్గొన్నారు.

# స్థానికి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...**

అమలు జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘనకు గురైనట్లయితే ఫిర్యాదులను స్వీకరించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల జియో కోఆర్డినేటర్స్, మ్యాప్ వివరాలు టి ఈ పోల్ పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు అయిన వెలుతురు, ర్యాంపు, త్రాగునీరు, వెబ్ కాస్టింగ్, సి సి కెమెరాలు, సామాగ్రి ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పంపిణీ కేంద్రాలు మండల కేంద్రాలలోని ఏర్పాటు చేయాలని, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, వీడియో సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ లను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లను కౌంటింగ్ కు 3 రోజుల ముందుగా సిద్ధం చేయాలని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.అదనపు డి జి పి మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్యాలెట్ బాక్సులు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నగదు సీజ్ చేసే సమయంలో అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సీజ్ చేయాలనితెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో 2వ సాధారణ పంచాయితీ ఎన్నికలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో తాండూర్, బషీరాబాద్ , యాలాల్ , పెద్దేముల్,కోడంగల్ ,దౌలతాబాద్,బొంరాస్ పెట్ , దుద్యాల్ మండలాలలోని 262 సర్పంచ్, 2198 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో వికారాబాద్, ధరూర్ , మోమిన్ పెట్ ,నవాబ్ పెట్ , బంట్వారం,మర్పల్లి , కోట్ పల్లి మండలాలలోని 175సర్పంచ్, 1520 వార్డు సభ్యుల స్థానాలకు, 3వ విడతలో పరిగి , పూడూర్ , కుల్కచెర్ల , చౌడ పూర్ , దోమ మండలాలలోని 157 సర్పంచ్, 1340 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో అదనపు కలెక్టర్ లు సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి , అడిషనల్ ఎస్ పి రాము నాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర ,జిల్లా పంచాయతి అధికారి జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లలో గందరగోళం..!

**మొదటిపేజీ తరువాయి...**

ఇలా పలు ప్రాంతాల్లో గందరగోళ పరిస్థితితులు నెలకొన్నాయి. డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు రిజర్వేషన్‌లు ఖరారు చేశారు. జిల్లాలో 526 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, 4,668 వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానాలు ఖరారు చేశారు. అన్ని కేటగిరీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల లాటరీ పద్ధతిలో కేటాయించారు. 2011 జనాభా లెక్కలను పరిగణంలోకి తీసుకుని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఖరారు చేశారు. జిల్లాలో మొత్తం 526 సర్పంచ్ స్థానాలు ఉండగా అందులో ఎస్టీ జనరల్‌కు 49, ఎస్టీ మహిళకు 42, ఎస్సీ జనరల్‌కు 55, ఎస్సీ మహిళకు 51, బీసీ జనరల్‌కు 50, బీసీ మహిళకు 42, జనరల్‌కు 125, జనరల్ మహిళకు 112 రిజర్వు చేశారు.

**ఆమనగల్లులో బీసీలకు అన్యాయం...**

రిజర్వేషన్లలో కొన్ని చోట్ల బీసీలకు అనూహ్యంగా స్థానాలు తగ్గాయి. ఆమనగల్లు మండలంలో కనీసం ఒక్క బీసీ స్థానంకు రిజర్వేషన్ దక్కలేదు. అలాగే కడ్తాల్, కొత్తూరు, మంచాల మండలాల్లో బీసీ రిజర్వేషన్ ఒక్కో స్థానానికే పరిమతం చేశారు. బీసీ జనాభా ఉన్న చోట కూడా బీసీలకు అవకాశం దక్కలేదు.

**కౌకుంట్లలో ఎస్సీలకు నో రిజర్వ్..!**

చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో మొత్తం 10 వార్డు స్థానాల్లో 2,060 ఓటర్లు ఉండగా అందులో 595 ఎస్సీ ఓటర్లు ఉన్నారు. పురుషులు 300, మహిళలు 295 ఉన్నారు. పది వార్డు స్థానాల్లో కనీసం ఒక్క స్థానం కూడా ఎస్సీకి రిజర్వు కాలేదు. దీంతో ఆశావహులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తప్పిదం కారణంగాఇలా జరిగిందంటూ కోర్టును ఆశ్రయిస్తున్నారు.

**ఎస్సీ ఓటర్లు లేని వార్డుల్లో ఎస్సీలకు రిజర్వ్..**

ఇదిలా ఉండగా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలోని 1, 2, 3 వార్డుల్లో ఎస్సీ ఓటర్లు లేరని.. ఇక్కడ మాత్రం ఎస్సీలకు రిజర్వ్ చేయడం ఏమిటని ఆశావహులు ప్రశ్నిస్తున్నారు. ఒకటో వార్డు ఎస్సీ జనరల్, రెండో వార్డు ఎస్సీ జనరల్, మూడో వార్డు ఎస్సీ జనరల్‌కు కేటాయించడంపై మండి పడుతున్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 26): జిల్లాలో జరిగే స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యత తో పని చేయాలనీ, వారికీ సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.

బుధవారము ఐడిఓసి వీడియో కాన్ఫరెన్సు హాలు నందు నోడల్ అధికారులు, మండల ఎంపిడిఓలు, తహసిల్దార్ల తో జూమ్ సమావేశం నిర్వహించి ఎన్నికల విదు లపై దిశా నిర్దేశం చేశారు. గామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 25 న విడుదల అయినందున, అప్పటి నుండి డిసెంబర్ 17 వరకు ఎన్నికల కోడ్ ,నిబంధనలు అమల్లోకి వచ్చినందున ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. జిల్లా లో మూడు విడతలలో ఎన్నికలు జరుగనున్నాయని, మొదటి విడత లో 8 మండలాలలో 262 గ్రామ పంచాయతీలు,2198 వార్డులు, 2198 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, రేపటి నుండి నామినేషన్లు మొదలు పెట్టాలని , స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను తొలగిస్తూ గెజిట్ జారి అయినదని తెలిపారు. అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైలేయన్స్ టీంల ఏర్పాటు చెయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి సమానంగా వర్తిస్తుందని సూచించారు. నామినేషన్లు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తీసుకోవాలని, ఎక్కడ ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా స్థానిక పోలీస్ సిబ్బంది తో సమన్వయ పరుచుకొని సజావుగా జరిగేలా చూడాలన్నారు. పౌరులు ఎవరైనా ఎన్నికలపై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 8416235291 హెల్ప్ లైన్ 24/7 అందు బాటులో ఉంటుందని అన్నారు. కల్లెక్ట్రేట్ కార్యాలయంలో 08416235291 కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలం వారిగా సంబంధిత అధికారులతో ఎన్ని క్లస్టర్ లు ఉన్నాయి, నామినేషన్ల ఏర్పాట్ల పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్ పి .స్నేహ మెహ్రా మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్ సర్వేలెన్సులు లోకల్ అధికారులతో సమన్వయ పరుచుకొని ఎన్నికలు సజావుగా జరిగేల చూడాలన్నారు. అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా, ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం వంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

# ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 26):



కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ధారూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గడ్డమీది గంగారం గ్రామానికి చెందిన గంజి మల్లమ్మ (48)భర్త గంజి సాయప్ప లకు చెందిన కుమార్తె గంజి శిరీష (21) నుపరిగి మండలం మల్లెమోని గూడెం గ్రామానికి చెందిన శివలింగం తండ్రి కిష్టయ్య కు గత ఐదు నెలల క్రితం వివాహం జరిగింది. పెళ్లయిన తర్వాత భార్యాభర్తలు తరచూ గొడవ పడేవారు.పలుమార్లు వారికి కౌన్సెలింగ్ ఇచ్చి కూతురిని భర్తతో కలిసి జీవించేందుకు పంపించారు. అయితే,ఈనెల 24న ఆమె అల్లుడు తన కుమార్తెను ఇంటి దగ్గర వదిలి ఎవరికీ తెలియజేయకుండా వెళ్లిపోయాడని ఆమె తెలిపింది. తీవ్ర మనోవేదనకు గురై కూతురు తనకు ఎంత అడిగినా ఏం జరిగిందో చెప్పలేదు.తల్లి రోజువారీ కూలీ పనుల కోసం మంగళవారం పనికి వెళ్ళింది. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి కూతురుఉరి వేసుకుని కనిపించింది.అది చూసి తట్టుకోలేక ఏడవసాగింది. ఏమైందని అందరూ అడగగా తన కూతురు ఉరివేసుకుని చనిపోయిందని చెప్పింది. అల్లుడు వేధింపులు భరించలేక నాతో ఏమీ చెప్పలేక ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపింది.కావున తన అల్లు డు శివలింగం తండ్రి కిష్టయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలని,తన కుమార్తె మృతికి గల కారణాలను క్షుణ్ణంగా విచారించి నిందితులకు తగిన శిక్ష పడేలా చూడాలని ఆమె అభ్యర్థించిందని ఎస్సై సున్నం రాఘవేందర్ తెలిపారు.

# అంగవైకల్యం అడ్డంకి కాదు.. ఆత్మస్థైర్యమే విజయానికి మెట్టు : రాధికా గుప్తా

- మేడ్చల్‌లో దివ్యాంగుల జిల్లా స్థాయి
- క్రీడా పోటీలు ఘనంగా..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 27):** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో బుధవారం జిల్లా స్థాయిలో దివ్యాంగులకు ప్రత్యేక క్రీడా పోటీలను ఆర్కే పురం ప్లే గ్రౌండ్లో నిర్వహించారు. అంగవైకల్యం కలిగిన దివ్యాంగుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో చేపట్టిన ఈ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. "అంగవైకల్యం అనేది శారీరక లోపమే గాని మానవీయ లోపం కాదు. పట్టుదల, ధైర్యం, ఆత్మస్థైర్యంతో ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు. క్రీడల్లో పాల్గొనడం ఆత్మవిశ్వాసానికి తొలి మెట్టు" అని ఆమె అన్నారు.

అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి శారద మాట్లాడుతూ, "దివ్యాంగుల సంక్షేమానికి మా శాఖ నిరంతరం కట్టుబడి పని చేస్తుంది. వారి సమస్యలను సత్వరమే పరిష్కరించి, గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన సహకారం అందిస్తాం" అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిధిలోని సంక్షేమ శాఖ అధికారులు, సీడీపీవోలు, దివ్యాంగుల సంఘ సభ్యులు, ఎంజీవోలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా హెలెన్ కిల్లర్ సంస్థ అధ్యక్షుడు ఉమర్ ఖాన్, శారద ఎంఆర్ స్కూల్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, లక్ష్య సాధన ఎంఆర్ స్కూల్ అధ్యక్షుడు పాపరావు, బాలవికాస్ ఎంఆర్ స్కూల్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, చైల్డ్ గైడెన్స్ ఎంఆర్ స్కూల్ అధ్యక్షురాలు రజిని, స్వయంకృషి ఎంఆర్ స్కూల్ అధ్యక్షురాలు మంజుల కళ్యాణి తదితరులు హాజరై దివ్యాంగుల ప్రతిభను అభినందించారు.

అలాగే బీఆర్బీ కార్యాలయం - మేడ్చల్ జిల్లా సిబ్బంది, సంక్షేమ శాఖ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.





# ప్రతి అర్హునికి ఇందిరమ్మ గృహం

## మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్26)**
ప్రతి అర్హునికి గృహం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. బుధవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పొన్నాల్ గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మ్యాడబోయిన విజయ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ హాయంలో అర్హుడైన ప్రతి ఒక్కరికి గృహం నిర్మించి ఇవ్వడమే మా లక్ష్యం అని అన్నారు. మూడు చింతలపల్లి మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడం నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, నాయకులు వైయస్ గౌడ్, బాల నరసింహ, గుర్రం బస్వారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,జయల పాండు, కత్తి రమేష్, నర్సింగరావు, పాండు గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో క్రీడా నైపుణ్య అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహం

## - ప్రధానోపాధ్యాయుడు రవికుమార్




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించేందుకు పాఠశాల స్థాయిలోనే నైపుణ్యాలను పెంపొందించే చర్యలు కొనసాగుతున్నాయని ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప్ సింగారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పీఎం శ్రీ కార్యక్రమం ద్వారా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతర కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః మణికొండ మున్సిపల్ శివాజినగర్ కమ్యూనిటి హాల్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి దశా దిశా దిక్సూచి అయిన భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు అపారమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకార ణం అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ సర్పంచ్ యాలల నరేష్, నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మన్ శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్, గంగాధర్, బిఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాల్వ రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం గొప్పది –చేవెళ్లలో రాజ్యాంగ దినోత్సవం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 26)ఃడాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం చాలా గొప్పదని, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, సమత సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, అలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్, సమత సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షులు మాచన్‌పల్లి రామస్వామి, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ అన్నారు. రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా బుధవారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం, సమత సైనిక్ దళ్, ఆలిండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విషయాల్లో సమానత్వం కల్పించిందన్నారు. అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో గొప్పవాడని కొనియాడారు. భారతదేశంలో రాజ్యాంగం సర్వోన్నతమైనదని, దేశంలోని అన్ని వ్యవస్థలు, సంస్థలు భారత రాజ్యాంగ పరిధికి లోబడే పనిచేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత భారతీయులందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో సమత సైనిక్‌దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచన్‌పల్లి రాంచెందర్, అలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోషాధికారి ఎంజాల వినోద్, మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి గణేష్, అంబేద్కర్ సంఘం సభ్యులు తల్లారి శ్రీనివాస్, భీమ్‌రాజు, నాయకులు వినోద్, సాలె శ్రీకాంత్, గోపాల్‌రెడ్డి, కలీమ్, నరేందర్, షరీఫ్, ఖదీర్ తదితరులు ఉన్నారు.

# బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- స్థానిక ఎన్నికల్లో ఓట్ల లబ్ధికోసమే చీరల పంపిణీ
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం
- బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో నాటకమాడి బిసిలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టడం ఖాయమని బీఆర్ఎస్ మండల అద్యక్షుడు చీరాల రమేష్ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరాలుగా చేసిందేమి లేదన్నారు. గత 76 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తూనే వస్తుందన్నారు. మండలంలోని 23 గ్రామపంచాయతీలో బీసీ కేటగిరికి రెండు గ్రామాలకు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కి, మరోసారి బీసీలను మోసం చేసిందన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం






కందుకూరు,మేజర్‌న్యూస్(నవంబర్ 26):భారత రాజ్యాగం దినోత్సవం ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని బుధవారం టీఎస్ఎస్‌వో ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహించిన కార్యక్రమంలో టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...భారత రాజ్యాంగం ప్రతి భారతీయునికి స్వేచ్ఛ, సమానత్వం,న్యాయం,సోదరభావం వంటి మూల హక్కులను ప్రసాదించిన జీవన దిక్సూచి చదువుకునే హక్కు, ఓటు హక్కు, ఆర్థిక స్వావలంబనకు దారితీసే అనేక హక్కులను రాజ్యాంగమే మనకు ఇచ్చిందన్నారు.దేశానికి ఆత్మలాంటిది రాజ్యాంగమని, విలువలు, బాధ్యతలను ప్రతి విద్యార్థి పాటించి సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలనే సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయించారు. కార్యక్రమంలో టిఎస్ఎస్‌వో నాయకుడు మహేందర్ యాదవ్, ప్రిన్సిపల్ మంగరాజు, అధ్యాపకులు శ్రీనివాస్, కుమార్,రాధ,ప్రవీణ. శారద,శోభ, సుధ, సమీక్ష, మనోజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

★భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని సెంట్‌జోసెఫ్ పాఠశాలలో ఎన్ఎస్‌యుఐ నాయకులు ఆలేటి ప్రభాకర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి యువతకు బీఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగం కల్పించి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అంశాలను విద్యార్థులకు వివరించారు.ప్రతి ఒక్కరికి రాజ్యాగం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రవి,అనిల్, ప్రశాంత్,పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేద్దాం



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః బిసి లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో నామ రూపం లేకుండా చేద్దాం అని మణికొండ మున్సిపల్ బిఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12735 గ్రామాలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కల్లిబొల్లి మాటలు మాట్లాడి కనీసం గతం మాదిరి 27 శాతం రిజ ర్వేషన్ కేటాయించకుండా కేవలసం 17.08శాతం బి.సి లకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ బిసిలను వాడుకునే చర్యగా మోసపూరిత చర్యలో భాగంగా 2176 గ్రామాలు మాత్రమే కేటాయించడం సరైనది కాదని అన్నారు. పౌరుషం ఉన్న బి.సి బిడ్డలంతా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కి గ ట్టి బుద్ధి చెప్పాలని అన్నారు.

# నికత్ జరీన్‌కి సన్మానం



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః గ్రేటర్ నోయిడాలో జరిగిన బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారతదేశం తరపున తెలంగాణ రాష్ట్రానికి చెందిన బాక్సర్ నికత్ జరీన్ పాల్గొని బంగారు పతకం సాధించి హైదరాబాద్ తిరిగి వచ్చినందుకు తెలంగాణ బాక్సింగ్ ఫేడరేషన్ తరపున తనను కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా రాబోయో రోజుల్లో ఎన్నో పతకాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాక్సింగ్ ఫేడరేషన్ సెక్రటరీ పి. రవిందర్, వైస్ ప్రసిడెంట్ బి.డి. మన్మోహన్, ఎల్లయ్య, కోశాధికారి రవీందర్, ఆర్గనేజింగ్ సెక్రటరీ లక్ష్మణ్, హైదర బాద్ జిల్లా కార్యదర్శి వినేష్‌బాబు, నికత్ జరిన్ తండ్రి జమీల్ అహ్మద్, శివకుమార్, సన్ని, అశ్విత, సురేష్ త దితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మేజర్‌న్యూస్ 26): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో బుధ వారం మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర లా స్టూడెంట్ ఫోరమ్ కన్వీనర్ మల్లెకేడి సాయి చరణ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించినందుకు గుర్తుగా ఈ రోజును జరుపుకుంటారు, 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది. పౌరులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది రాజ్యాంగ దినోత్సవం కేవలం ఒక తేదీ కాదు, ఇది భారతదేశాన్ని ఒక ప్రజాస్వామ్య దేశంగా రూపొందించిన పునాదిని గుర్తుచేసే ఒక ముఖ్యమైన అంశమని తెలిపారు. రాజ్యాంగంలోని విలువలను ప్రతి పౌరుడు తమ జీవితంలో అనుసరించడం చాలా అవసరమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కలిగిన దేశాన్ని నిర్మించడంలో మనం భాగస్వాములము కావాలని అని పేర్కొన్నారు. ముందుగా విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక చదివించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మహేశ్వరం నగర కార్యదర్శి రాజేష్, నగర అధ్యక్షుడు శ్రీనివాస , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ సైన్స్ ఫెస్టివల్‌కు రాచకొండ కార్తీక్ చారి ఎంపిక



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఫెస్టివల్ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని నోముల గ్రామానికి చెందిన జీవశాస్త్రం ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ కార్తీక్ చారి ఎంపిక అయ్యారు. చండీఘర్ రాష్ట్రంలో డిసెంబర్ 6 నుంచి 9 వరకు జరిగే శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొంటున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల వినూత్న బోధన విధానం, వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనుట, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం వంటి అంశాలు పరిగణలోకి తీసుకొని ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్తీక్ చారిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్స్ ఫెస్టివల్‌కు తనను ఎంపిక చేసి ఆహ్వానం పంపడం ఆనందంగా ఉందన్నారు. అలాగే వృత్తిపట్ల మరింత నిబద్ధతతో పని చేయాలనే సంకల్పం ఏర్పడిందని అన్నారు.

# తట్టెపల్లి సర్పంచ్ బరిలో హేమహేమీలు



షేక్ మైబు



నారాయణగౌడ్,



గోపాల్

## గట్టి పోటీ ఇచ్చేందుకు నాయకులు సిద్ధం



నర్సిములు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః

పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామ పంచాయతీ స్థానం జనరల్ కావడంతో సర్పంచ్ బరిలో హేమ హేమీలు బరిలో దిగనున్నట్లు సమాచారం. ఏది ఏ మైన కాంగ్రెస్– బీఆర్ఎస్ పార్టీల మధ్య గట్టి పోటి కనబడనుంది. కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ బరిలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు శంకర్, మాజీ డీసీసీబీ డైరక్టర్ నారాయణగౌడ్, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్, తట్టెపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు నర్సిములు, మైనార్టీ నాయకులు సాబేర్‌తో పాటు మరి కొంత మంది పోటీల్లో ఉన్నట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ నుండి సీనియర్ నాయకుడు షేక్ మైబుబ్, మాజీ సర్పంచ్ వెంకటేశం, మాజీ సర్పంచ్ ఆంజప్ప, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ఆంజప్ప, సీనియర్ నాయకుడు ఏసప్ప, ఖదీర్‌తో పాటు పలువురు నాయకులు బరిలో ఉంటున్నట్లు సమాచారం. అదేవిదంగా తట్టెపల్లి వైఎస్సార్ మాజీ సీనియర్ నాయకుడు, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ మాజీ డైరక్టర్ ప్రభుకుమార్ కూడ సర్పంచ్ బరిలో తమ అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు సమాచారం. ఏది ఏ మైన ఎట్టి పరిస్థితిలో సర్పంచ్ స్థానంకు కైవసం చేసుకోటానికి పలు పార్టీల నాయకులు ఇప్పటి నుండే ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కలసిన ఓటర్లుకు తమకు మద్దతు ఇవ్వాలంటే చెబుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ బరిలో అవకాశం రాకపోయిన సోంతంగా పోటి చేయడానికి కూడ పలువురు ఉన్నట్లు తెలస్తుంది. కాగ కాంగ్రెస్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ప్రజల మధ్య ఉండే నాయకులు, గట్టి పోటి నిలబడే అభ్యర్థులను నిలబెట్టడానికి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలస్తుంది. ఏది ఏ మైన తట్టెపల్లి సర్పంచ్ బరిలో హేమ హేమీలు పోటి చేస్తున్నట్లు సమాచారం. సర్పంచ్ ఎన్నికలు ఆసల్యం అయిన సర్పంచ్ పోటి మాత్రం గట్టిగ కనబడుతుంది. తట్టెపల్లి ప్రభావం చుట్టు పక్కల గ్రామ పంచాయతీలపై పడే ప్రభావం కనబడు తుందని పలువురు నాయకులు అంటున్నారు. గతంలో తట్టెపల్లి పంచాయతీని మండలం ఏర్పాటు చేయాలని నాయకులు అప్పట్లో రోజుల పాటు దర్నాలు, రాస్త రోఖోలు చేసిన సంఘటనలు ఉన్నాయి. ప్రస్తుతం తట్టెపల్లి గ్రామ పంచాయతి జరలన్ కావడంతో సర్పంచ్ స్థానంపై అందరి దృష్టి పడింది.



శంకర్



ఏసప్ప



సాబేర్

# అక్రమ రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 26)ః అక్రమ రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా అన్నారు. జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి మరియు ఎర్ర రాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ కఠిన చర్యలకు ఆదేశించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు జిల్లావ్యాప్తంగా అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం మోపాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను తరలిస్తున్న వారిపై నిఘా పెంచి, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. గత నాలుగు రోజులలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు 6 ఇసుక ట్రాక్టర్లను, 3ఎర్రమట్టి టిప్పర్ లను, ఒకటి ఎర్రరాయి లారీ ని మరియు ఒక జేసిబి తో కలిపి మొత్తం 10 వాహనాలను సీజ్ చేసి నిందితులపైనా కేసులు నమోదు చేశారు. ఈ విస్తృత తనిఖీలలో భాగంగా బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను, అలాగే, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిగేట్‌పల్లి గ్రామంలో అనుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న 3 టిప్పర్ లారీలను మరియు ఒక జేసీబీ వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇసుక ట్రాక్టర్‌ను, యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రరాయిని తరలిస్తున్న లారీని టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకొని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో బాధ్యులైన డ్రైవరుల,యజమానులపైనా చట్టపరమైన కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... ఈ అక్రమ రవాణా వలన ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాక, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు. జిల్లా ప్రజలు ఎవరైనా ఎక్కడైనా అక్రమ తరలింపులు జరిగిన, అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ గారు తెలిపినారు.





పట్టుబడ్డ అక్రమ ఇసుక ట్రాక్టర్లు, లారీలు

## అంబేద్కర్ ఆశయ సాధనకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

- పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య
- కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సంఘ నాయకులు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 26)** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ పేర్కొన్నారు. రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు... దేశంలో ప్రతిఒక్కరికి సమానంగా న్యాయం అందేందుకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే నేడు ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మండల నాయకులు గుండుమల్ల నర్సింలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, నాయకులు నాగని వెంకట్రాములు, మలే కృష్ణయ్య, పవన్ కుమార్, తుప్పల్లి వెంకటేశం, వెంకటయ్య, నాగని బిచ్చయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 26): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో బుధవారం 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశంలో ప్రతీ ఒక్కరికీ సమానంగా న్యాయం జరిగేలా అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించారని విద్యార్థులకు వివరించారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంలో అన్నీ కులాలకు సంబంధించిన అంశాలను ప్రపంచానికి తెలిసేలా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు దివ్యాంగులకు ఆటల పోటీలు

- జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి బి. కృష్ణవేణి



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26)ః** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లాలో ఈనెల 28న జిల్లా స్థాయి ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి బి. కృష్ణవేణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడల్లో భాగంగా అందులకు రన్నింగ్, షాట్ ఫుట్, చెస్, బదిరులకు రన్నింగ్, షాట్పుట్, జావెలిన్ తో, శారీరక దివ్యాంగు లకు పాట్పుట్, క్యారం, జావలిన్ తో, బుద్ధి మాంద్యం వారికి రన్నింగ్, షాట్పుట్ వంటి క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వికారాబాద్ లోని బ్లాక్ గ్రౌండ్ స్టేడియంలో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన దివ్యాంగులు వారి సదరం, ఆధార్ కార్డ్ తీసుకుని ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ 8179432874, 9000778300 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## శంషాబాద్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం స్వగతిస్తున్నాం : కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాచమల్ల సురేష్

శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : శంషాబాద్ మున్సిపలిటీ ఇతర గ్రామాలను జిహెచ్ఎంసిలో విలీనం చేయడాన్ని కాంగ్రెస్ యువ నాయకులు రాచమల్ల సురేష్ స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణలో అభివృద్ధి వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కృతనిస్చయంతో వుందన్నారు. ఈ నిర్ణయంతో శంషాబాద్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ కి ప్రత్యేక నిధులు కేటాయించాలి ఇక్కడ మౌళిక సదుపాయాలు మెరుగు పడాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జీఎమ్మార్ ఏర్పోర్టు లాంటి మెగా సంస్థలున్న ఇక్కడ ఇంక తగిన మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అవకాశాలతో శంషాబాద్ కి మహర్దశ పడుతుందని రాచమల్ల సురేష్ ఈ సందర్భంగా అన్నారు.



## గుడితాండ మాజీ వార్డుసభ్యులు దేవ్‌సింగ్ నాయక్‌కు ఘన నివాళి

★దేవ్‌సింగ్‌నాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, వివిధ పార్టీల నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 26):మాడ్గుల మండలం గుడితాండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డుసభ్యులు కాట్రావత్ దేవ్‌సింగ్ నాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం మృతిచెందారు. ఈ మేరకు గుడితాండలో నిర్వహించిన కార్యక్రమానికి మాడ్గుల మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్‌తో పాటు కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై దేవ్‌సింగ్ నాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం దేవ్‌సింగ్‌నాయక్ భార్య అల్లి, పెద్ద కుమారుడు నారాయణ, చిన్నకుమాడు , మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్ దంపతులను ఓదార్చి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ దేవ్‌సింగ్‌నాయక్ వార్డుసభ్యులుగానే కాకుండ సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా పార్టీ బలోపేతానికి చేసిన కృషిని కొనియాడారు. జీవితకాలంపాటు దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీని దైవంతో సమానంగా భావించి ఆమె చిత్రపటానికి నిత్యపూజలు చేసిన దేవ్‌సింగ్ నాయక్ కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా గుర్తింపు పొందినట్లు వివరించారు. దేవ్‌సింగ్ నాయక్‌కు నివాళులర్పించినవారిలో గుడితాండ మాజీవార్డుసభ్యులు తిరుపతినాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు సాగర్‌నాయక్, మండలంలోని కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చేగూర్‌లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

జీమ్స్ హోమియోపతిక్ వైద్యకళాశాల ఆసుపత్రి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 26): నందిగామ మండలం చేగూర్‌లో బుధవారం ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, జీమ్స్ హోమియోపతిక్ వైద్యకళాశాల, ఆసుపత్రి మానసిక చికిత్స విభాగం మరియు కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై పాఠశాలల విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వైద్యకళాశాల ప్రొఫెసర్ శ్రీనాథ్‌రావు మాట్లాడుతూ పాఠశాల పిల్లలు, యువత, పెద్దలు వృద్ధులతో సహా అన్ని వయసుల వారిని కవర్ చేస్తూ గ్రామీణ సమాజంలో భావోద్వేగ శ్రేయస్సును ప్రోత్సహించడం, కళంకాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్ మాట్లాడుతూ సమాజంలో చిన్నలు, పెద్దలు మహిళలు, విద్యార్థులు మానసిక రుగ్మతల నుండి బయటపడేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విద్యార్థులకు మాజీ ఎంపిపి సూచించారు. అనంతరం జిమ్స్ వైద్య కళాశాల, ఆసుపత్రి వైద్యబృందం ఆధ్వర్యంలో హోమియోపతిక్ క్యాంప్ ద్వారా సుమారు 80 మందికి ప్రత్యేక్షంగా బి పి షుగర్, పల్స్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగింది. కార్యక్రమంలో జిమ్స్ వెద్యులు శ్రీనాధ్‌రావు, పూనమ్ సుతార్, తమిళ్ షెల్వన్, విల్లగె సెక్రటరీ వీణ, వెంకమ్మ గూడ మాజీ సర్పంచ్, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా రెడ్డి, ఉపాధ్యాయులతో పాటు జిమ్స్ వైద్య బృందం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ రచించిన దినోత్సవాన్ని నిర్వహించిన బి జె ఎం సి కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) భారత రాజ్యాంగ రచించిన దినోత్సవం సందర్భంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బి జె ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, నార్సింగి ప్రేమ్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, బీసీ సెల్ నాయకుడు అంకం శ్రీనివాస్ లు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగుతుందన్నారు. భారత రాజ్యాంగం రచించడంలో అంబేద్కర్ కీలక పాత్ర వహించారని వ్యాఖ్యానించారు . ఆయన రచించిన రాజ్యాంగం కారణంగానే నేడు బడవు బలహీన వర్గాల ప్రజలు సమాజంలో తలెత్తుకొని జీవించు సాగుతున్నారని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొరవి గణేష్ ,విష్ణు, శ్రీనివాస్ ముదిరాజ్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది

బీజేపీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 26)ःభారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, యువ నాయకులు డా. మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మన స్వతంత్ర భారతదేశంలో అన్ని వర్గాలు స్వేచ్ఛాయుతంగా జీవిస్తున్నారంటే అందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే కారణమన్నారు. పేద ప్రజల హక్కులను పరిరక్షించడంలో రాజ్యాంగం ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. భారతరాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 2సంవత్సరాల 11నెలల 18రోజులు ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రచించాడని, తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించారని తెలిపారు. భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషి, మేధస్సు మరువలేనిదన్నారు. భారతరాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, బీజేపీ నాయకులు శ్రీనివాస్, ఆశోక్, శ్రీకాంత్‌రెడ్డి, గణేష్, మిట్టు తదితరులు ఉన్నారు.

## విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

▶▶ బీఆర్ఎస్ నాయకులు పున్నం రాము ▶▶ బీఆర్ఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థులకు ఆల్ఇన్‌వన్, నోట్స్ బుక్స్ పంపిణీ



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకెళ్లాలని బీఆర్ఎస్ నాయకులు పున్నం రాము సూచించారు. బుధవారం బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులకు ఆల్ఇన్‌వన్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బూడిద రాంరెడ్డి పేద విద్యార్థులకు ఆల్ఇన్‌వన్, నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నారని తెలిపారు. బూడిద రాంరెడ్డి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. ప్రతి ఒక్క విద్యార్థి దృడ సంకల్పంతో చదువుకొని మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు శ్రీలత, నాయకులు ఆకారపు కృష్ణ, సద్దాం హుస్సేన్, కొత్తపల్లి సాయి గౌడ్, పాలమోని శ్రీకాంత్, ఆమంచ రంజిత్, కందాల భాష, సంతోష్ రెడ్డి, నీళ్ల శివ, రావుల మహేష్, చెరుకు జస్వంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరునికి సమాజంలో గౌరవాన్ని పెంచింది రాజ్యాంగమే...

## రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి



వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 26): దళిత సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం రాజ్యాంగ దినోత్సవం వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లిలో అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 నాడు రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించిందని జనవరి 26 1950 అమల్లోకి వచ్చిందని 2015 సంవత్సరంలో విజిట్ నోటిఫికేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించిందని వరన్నారు. రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని అప్పుడే విద్యార్థి దశ నుంచి ప్రతి పౌరునికి రాజ్యాంగంపై పూర్తి అవగాహన పెరిగి దేశ శ్రేయస్సు కోసం మానవ విలువల కోసం సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తారని వారన్నారు.

సమాజంలో ప్రతి పౌరునికి గౌరవాన్ని పెంచింది రాజ్యాంగమేనని పౌరున్ని పాలకుల్ని చేస్తుందని రాజ్యాంగ నిర్మాణం వలన దేశం ప్రశాంతంగా ఉన్నదని ఏ దేశంలో లేనటువంటి గణనీయమైన రాజ్యాంగం మన దేశంలోనే ఉండడం గర్వకారణమని వారు కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 60 దేశాల రాజ్యాంగాలు చదివి భారత దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని తయారు చేశారని ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగనీ మనదేనని ప్రభుత్వాలకు టిష్యూనిర్దేశం చూసేది రాజ్యాంగమేనని సామాజిక న్యాయ స్వేచ్ఛ సమానత్వం రాజ్యాంగం ద్వారానే అందుబాటులోకి వచ్చాయని వారన్నారు. అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని చదివి రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టి. రాంచందర్, జర్నలిస్ట్ తంగడపల్లి ఆనంద్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆర్ మహిపాల్, మహనీయుల ఉత్సవాల కార్యదర్శి బి నర్సింలు, బి రవీందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నవీన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై సతీష్, మాల మహానాడు జిల్లా కోశాధికారి రత్నం, డి.ఎస్.పి నాయకులు మల్లికార్జున్, సిఐటియు నాయకులు చంద్రయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సర్పంచుల నామినేషన్ల స్వీకరణ...

- మండలంలో రిటర్నింగ్ అధికారుల నియామకం
- 10 క్లస్టర్ లాగా విభజన
- ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి
- ఎంపీడీవో విశ్వప్రసాద్ వెల్లడి






**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 26 ):** నేటి నుండి సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలుకానుంది. క్లస్టర్ల వారిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులను 11 మందిని నియమించినట్లు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు.గ్రామ పంచాయతీలలో వారికి కావలసిన సౌకర్యాలు కల్పించాలన్నారు. తాండూరు మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీలకు గాను 10 క్లస్టర్ గా విభజించి నామినేషన్ల స్వీకరణ కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలుపుతూ నామినేషన్ వేయడానికి వస్తున్న నాయకులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూచనల మేరకు తమరితో ఇద్దరు వ్యక్తులను తీసుకురావాలని సూచించారు.తాండూరు మండల పరిధిలోని 10 క్లస్టర్ గా విభజించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

కోట బాస్ పల్లి,మిట్ట బాస్ పల్లి గుంత బాసుపల్లి, ఐ నెల్లి గ్రామంలో వ్యక్తులు సర్పంచ్,వార్డు మెంబర్ నామినేషన్లు వేయడానికి వచ్చేవారు కోట బాస్ పల్లి పంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ( క్లస్టర్ 2 జినుగుర్తి,సంకిరెడ్డిపల్లి, గుండ్లమడుగు తండా ఉదండాపూర్ ), (క్లస్టర్ మూడు) మల్కాపూర్ సంగం కలాన్, కో త్లాపూర్, మల్కాపూర్ లో నామినేషన్ల స్వీకరణ , (క్లస్టర్4) లో సిరిగిరి పేట్ అల్లాపూర్, వీరారెడ్డిపల్లి, రాంపూర్ మీది తండా సిరిగిరి పెట్ లో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు.క్లస్టర్ 5 బెల్కటూర్, చంద్రవంచ,చిట్టి ఘనపూర్, సర్పంచుల నామినేషన్లు బెల్కటూరులో స్వీకరించడం జరుగుతుంది, (క్లస్టర్ 6 ) గౌతాపూర్, చేన్ గేశే పూర్, ఎల్మ కన్య, నామినేషన్లు గౌతాపూర్ లో స్వీకరించడం జరుగుతుంది, క్లస్టర్7 చెంగోల్,చింతామణి పట్నం, పర్వతాపూర్ చెంగోల్లో నామినేషన్లు స్వీకరించబడతాయి, క్లస్టర్ 8 అంతారం, అంతారం తండా, ఖాOజాపూర్, బిజ్వార్, గ్రామాల నామినేషన్లు అంతారం గ్రామంలో స్వీకరించబడతాయి, క్లస్టర్ 9 నారాయణపూర్, గోనూర్, వీరిశెట్టిపల్లి, నారాయణపూర్ గ్రామంలో స్వీకరించడం జరుగుతుంది ,క్లస్టర్ 10 కరన్ కోట్, ఓ గిపూర్ గ్రామాల నామినేషన్లు కరణ్ కోట్ గ్రామంలో స్వీకరించడం జరుగుతుందని నామినేషన్లు వేసే సర్పంచుల వార్డ్ సభ్యుల అభ్యర్థులు గమనించాలని ఎంపీడీవో పేర్కొన్నారు. విధినిర్వహణలో ఎన్నికల అధికారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా సహకరించాలని గ్రామాల పెద్దలకు యువకులకు సూచించారు. అధికారులు ఎన్నికల నియమావళిని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.తాండూరు మండల పరిధిలో 33 గ్రామ పంచాయతీలలో 46 వేయిల 6 వందల నలభై ఆరు మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొంటూ అందులో 23 వెల 958 మంది మహిళలు, 22 వెయిల 686 మంది పురుషులు ఉండగా, (ఉదండాపూర్ గుండ్లమడుగు తాండలో ఇద్దరు (ట్రాన్స్ జెండర్) ఓటర్ లిస్టులో నమోదయి ఉన్నట్లు తెలిపారు.

# బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య



**బషీరాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 26 ):** ఇటీవల తాండూరు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నర్సింగ్ యాదయ్య బుధవారం బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను తాండూరు రూరల్ సిఐ ప్రవీణ్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నియమావళి లో విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు.శాంతి భద్రతలపై నిఘా ఎప్పటికప్పుడు ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నుమాన్ అలీ హెడ్ కానిస్టేబుల్ లోక్య నాయక్, నర్సమ్మ, పిసి నాగేంద్ర, రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో రాజ్యాంగ స్ఫూర్తి పెంపొందాలి

- స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : భారత రాజ్యాంగంపై అవగాహన పెంపొందితేనే విద్యార్థుల్లో శాస్త్రీయ దృష్టి, ప్రజాస్వామిక విలువలు బలపడతాయని స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య పేర్కొన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగం – దాని విశిష్టత అంశంపై వ్యాసరచన పోటీలను బుధవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్‌తో కలిసి యాదయ్య విద్యార్థుల వ్యాసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగం అందించే ప్రాథమిక హక్కులు, కర్తవ్యాలను తెలుసుకోవడం అత్యంత ముఖ్యం అని గుర్తుచేశారు. రాజ్యాంగ స్ఫూర్తి మన భవిష్యత్ తరాలు నైతికతతో, బాధ్యతతో ఎదగడానికి మార్గం చూపుతుందని అన్నారు. అంతకుముందు ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలను పెంపొందించేందుకు ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌ల స్వీకరణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం



**కొడంగల్,మేజర్‌న్యూస్(నవంబరు 26):** పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని ఎంపీడీవో ఉషశ్రీ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నామినేషన్‌ల ప్రక్రియ ఈ నెల 27 నుంచి 29 వరకు కొనసాగుతుందని తెలిపారు. నామినేషన్ కేంద్రాల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారులు నామినేషన్‌ల ప్రక్రియలో పరిశీలన, తిరస్కరణ అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో సూపరింటెండెంట్ బాలకృష్ణారెడ్డి, రిటర్నింట్ అధికారులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి...

### అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత



**బషీరాబాద్, మేజర్ న్యూస్( నవంబర్ 26):** బషీరాబాద్ మండల పరిధిలో ఇందర్ చేడ్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బషీరాబాద్ ఎస్సై నుమాన్ అలీ ట్రాక్టర్ల పై డ్రైవర్లపై కేసు నమోదు చేయడం జరిగిందని ప్రకటనలో తెలిపారు.



# చెరువులు, కుంటలను కాపాడాలి

## హైడ్రా కమీషనర్‌కు తెలంగాణ జాగృతి నేతల వినతి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : చెరువులు, కుంటలను కాపడాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి అన్నారు. బుధవారం ఆయన హైడ్రా కమీషనర్‌ను రంగనాథ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టుపక్కల చెరువులు, కుంటలు ఆక్రమణకు గురవుతున్నాయని, అక్రమార్కుల ఆగడాలు ఆగడం లేదని తెలిపారు. తెలంగాణ జనం భాట కార్యక్రమంలో ఈ విషయం కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇరిగేషన్ అధికారుల సహకారంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎన్‌వోసీలు తీసుకుని ఎఫ్‌టీఎల్ లోపల మట్టిపోసి చెరువులను పూడ్చివేసి ఇండ్లనిర్మాణాలకు విక్రయిస్తున్నట్లు, దీంతో జిల్లాలోని విలువైన చెరువు, కుంటల భూములు అక్రమార్కుల వశమై కోట్ల రూపాలు దండుకుంటున్నట్లు తెలిపారు. చెరువులు, కుంటలను కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరారు. హైడ్రా కమీషనర్‌ను కలిసిన వారిలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. శ్రీనివాస్, సీహెచ్ విష్ణుమూర్తి, బాబురావు ఉన్నారు.



# బోడుప్పల్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

## నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు






మేడిపల్లి, మేజర్ న్యూస్( నవంబర్ 26):అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని బోడుప్పల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకొని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిస్తూ రాజ్యాంగ పీఠికను చదివారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ చైర్మన్ అనంతుల చంద్రశేఖర్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ భారత దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికీ 76 వసంతాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు. ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ త్యాగాలను ప్రతి భారతీయుడు నిత్యము స్మరించుకోవాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా,పేద, ధనిక విభేదాలు లేకుండా రాజ్యాంగంలో భారతీయులందరికీ సమానా హక్కులు కల్పించబడ్డాయని, కానీ ఆశించిన స్థాయిలో దళిత బహుజనులు అభివృద్ధి చెందకపోవడం బాధాకరమని,కేంద్ర, రాష్ట్రా, ప్రభుత్వాలు రాజ్యాంగ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు చిలుక స్వామి, కామగల బాబు, భాస్కర్, లక్ష్మీ నరసయ్య ఎక్కిరాల, బండారి సాయి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మైసగుల్లా శివ, దానగళ్ళ సురేష్, యేసు రాజు,లక్ష్మీ, దేవమ్మ, శాంతమ్మ, బాలమ్మ దుర్గమ్మ ,లలిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 26):జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి మరియు ఎర్ర రాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా కఠిన చర్యలకు ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు జిల్లావ్యాప్తంగా అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం మోపాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను తరలిస్తున్న వారిపై నిఘా పెంచి, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. గత నాలుగు రోజులలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు 6 ఇసుక ట్రాక్టర్లను, 2 ఎర్రమట్టి టిప్పర్ లను, ఒకటి ఎర్రరాయి లారీ ని మరియు ఒక జేసిబి తో కలిపి మొత్తం 10 వాహనాలను సీజ్ చేసి నిందితులపైనా కేసులు నమోదు చేయడం జరిగింది. అట్టి వివరాల లోకి వెళ్ళగా, ఈ విస్తృత తనిఖీలలో భాగంగా బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను, అలాగే, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరిగేట్‌పల్లి గ్రామంలో అనుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను మరియు ఒక జేసీబీ వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇసుక ట్రాక్టర్‌ను, యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రరాయిని తరలిస్తున్న లారీని టాస్క్ ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకొని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో బాధ్యులైన డ్రైవరుల,యజమానులపైనా చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా మాట్లాడుతూ..., ఈ అక్రమ రవాణా వలన ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాక, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు. జిల్లా ప్రజలు ఎవరైనా ఎక్కడైనా అక్రమ తరలింపులు జరిగిన, అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# నవ వధువుకు ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ అభ్యర్థి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 26) ఆమనగల్లు మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన కలకొండ లక్ష్మమ్మ జంగయ్య ల కుమార్తె వివాహం బుధవారం జరిగినది. వివాహ వేడుకలకు హాజరైన ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేయనున్న న్యాలపట్ల నరేందర్ రెడ్డి నవ వధువుకు వివాహ కానుకగా 10,000 రూపాయలను అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రెడ్డి, వినోద్ రెడ్డి, శివ, విజయ్, చందర్, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 26): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి, గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడివో అనురాధ బుధవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ సిబ్బందికి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. కొందుర్గు మండలంలో మొత్తం 22 గ్రామ పంచాయితీలు ఉండగా, వాటిని 6 క్లస్లర్లుగా విభజించడం జరిగిందని, కొందుర్గు క్లస్టర్‌లో కొందుర్గు, ఉమ్మెంత్యాల, లాలాపేట్ గ్రామాల వారు తమ నామినేషన్లను మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ముట్పూర్ క్లస్టర్‌లో ముట్పూర్, రేగడిచిల్కమర్రి, టేకుపల్లి గ్రామాల వారు తమ నామినేషన్లను ముట్పూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేయాలని, మహాదేవ్‌పూర్ క్లస్టర్‌లో మహాదేవ్‌పూర్, పులుసుమామిడి, ఉత్రాస్‌పల్లి, భైరంపల్లి గ్రామాల వారు తమ నామినేషన్లను మహాదేవ్‌పూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేయాలని, శ్రీరంగాపూర్ క్లస్టర్‌లో శ్రీరంగాపూర్, చిన్నఎల్కిచర్ల, అయోధ్యాపూర్‌తాండ, పర్వతాపూర్ గ్రామాల వారు తమ నామినేషన్లను శ్రీరంగాపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేయాలని, తంగళ్లపల్లి క్లస్టర్‌లో తంగళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్, చెర్కుపల్లి, గంగన్నగూడ గ్రామాల వారు తమ నామినేషన్లను తంగళ్లపల్లిగ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేయాలని, వెంకిర్యాల క్లస్టర్‌లో వెంకిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, ఆగిర్యాల, పాత ఆగిర్యాల గ్రామాల వారు తమ నామినేషన్లను వెంకిర్యాల గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేయాలని వివరించారు. ముట్పూర్ క్లస్లర్‌కు ఆర్‌వో ఎస్ జంగయ్య, ఎఆర్‌వో టి వెంకట్‌రెడ్డి, మహాదేవ్‌పూర్ క్లస్లర్‌కు ఆర్‌వో బి రజిని, ఎఆర్‌వో కె నర్సింగ్‌రావు, శ్రీరంగాపూర్ క్లస్లర్‌కు ఆర్‌వో బి ప్రేమ్‌సాగర్, ఎఆర్‌వో మీణ, కొందుర్గు క్లస్లర్‌కు ఆర్‌వో కె గాయత్రిదేవి, ఎఆర్‌వో కె నారాయణ, తంగళ్లపల్లి క్లస్లర్‌కు ఆర్‌వో గోపినాథ్, ఎఆర్‌వో కరుణాకర్‌రెడ్డి, వెంకిర్యాల క్లస్లర్‌కు ఆర్‌వో ఎండి నాజర్‌అలీ, ఎఆర్‌వో రమేష్‌లు ఉంటారని తెలిపారు.

## ప్రమాద వశత్తు టాక్టర్ పై నుండి పడి యువకుడు మృతి...

### కోట బాస్ పల్లిలో విషాదం



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( నవంబర్ 26):ప్రమాదవశాత్తు టాక్టర్ పై నుండి పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.కోట బాస్ పల్లి గ్రామానికి చెందిన మృతుడు వడ్డే యాదగిరి (17 ) ట్రాకర్ టీఎస్05 ఈ జె 6805 కోట బాస్ పల్లి గనుల నుండి గోడ రాయి నింపుకొని వస్తూ ఉండగా గ్రామ సమీపంలోని హనుమాన్ మందిర్ చిన్ చెల్లి తాండూర్ రోడ్డు మార్గంలో ట్రాక్టర్ పై నుండి పడి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పంచనామా నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుని తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కరన్ కోట్ పోలీసులు వెల్లడించారు.

# రాజ్యాంగ విలువలకు కట్టుబడి ముందుకు నడవాలి

● తూంకుంటలో అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**శామిర్‌పేట, మేజర్ న్యూస్:** తూంకుంటలో రాజ్యాంగ స్ఫూర్తి వెల్లువెత్తింది. భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకుని కాంగ్రెస్ నేతలు నిర్వహించిన వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని తూంకుంటలో ఈ కార్యక్రమాన్ని జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముందుగా నేతలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడుతూ సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం అందించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య స్ఫూర్తి సమాజ అభ్యున్నతికి బాటలు వేశాయని తెలిపారు. ఈ విలువలను భావితరాలకు అందించడం మన బాధ్యత అని పేర్కొన్నారు. వేడుకల్లో మండల, మున్సిపల్ స్థాయి కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, మార్కెట్ కమిటీ



డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ బాల్ నర్సింహా తదితరులు అంబేద్కర్ సేవలను స్మరించారు.

ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నేతలు తిగుళ్ల మురళి గౌడ్, నానిగళ్ళ హరిగోపాల్, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, తిగుళ్ల దర్శన్ గౌడ్, మన్నే బిక్షపతి, గట్టు ప్రదీప్ కుమార్, టీఆర్ రవీందర్ గౌడ్, మోత్కుల మల్లేష్ యాదవ్, అబ్బగౌని భాస్కర్ గౌడ్, కుడుములు వెంకటేష్, సుతారిగుడెం దుర్గయ్య, మిర్యాలకర్ సాయి కుమార్, గురిజాల బాబు, కత్తి రమేష్, మాట్లాడ వినయ్ కుమార్, వజ్జల శేశాంత్, ఎలకుర్తి భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో టి.ఎన్.జీ.వో కలెక్టరేట్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, అలాగే క్లాస్ ఫోర్త్ ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది భక్తి శ్రద్ధలతో పాల్గొన్న దృశ్యం. **(మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్)**



## పెద్దేముల్ మండలంలో ప్రారంభమైన

# పంచాయతీ ఎన్నికల ప్రచారం

## అభ్యర్థుల వేటల్లో నాయకులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ **26**):

పంచాయతి ఎన్నికలకు నగార మోగటంతో గ్రామాలల్లో రాజకీయ వేడి మొదలైంది. ఎంతో కాలం నుండి ఎదురుచుస్తున్న ఆషావాహుల ఉత్కంటకు తెరపడింది.రాష్ట్ర ఎన్నికల కమీషనర్ తాండూరు నియోజక వర్గంలోని పెద్దేముల్ మండలాన్ని మొదటి విడుతల్లో ఎన్నికలు నిర్వహించడంతో గ్రామాలల్లో రాజకీయ వేడి చాపకింద నీరుల తయారైతుంది. ముఖ్య నాయకులకు ఎవరిని రంగంలోకి దింపాలని అంతుపట్టడం లేదు. రిజర్వేషన్‌లు అనుకూలంగా రావడంతో యువత కూడ పోటికి సిద్దం అవుతున్నారు. మండలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాత్రం బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపేందుకు సిద్దం అవుతున్నారు. పెద్దేముల్ గ్రామ పంచాయతిలో గత రెండు రోజుల నుండి పోటిల్లో నిలబడనున్న నాయకులు ఫోన్ ద్వార ప్రచారం కొనసాగించారు. కొన్ని గ్రామ పంచాయతీలల్లో గతంలో పోటి చేసిన సర్పంచ్‌లు మళ్లీ బరిలోకి సిద్దం అవుతున్నారు. ఏది ఏ మైన మండలంలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ బలంగా పోటి నిలబడేందుకు నాయకులు అభ్యర్థులను సిద్దం చేస్తున్నట్లు తెలస్తుంది. ముఖ్యంగా పెద్దేముల్, మంబాపూర్, తట్టెపల్లి, జైరాంతండా, నాగులపల్లి, కందనెల్లి, గాజీపూర్, మారేపల్లి, జనగాం, ఇందూరు, రుక్మాపూర్, రెగోండి, కొండాపూర్, మన్‌సాన్‌పల్లి, బండమీదిపల్లి ,గోపాల్‌పూర్, నర్సపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో



గట్టి పోటి కనబడుతుంది.ఏది ఏ మైన తమ అభ్యర్థులను గెలపించుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. గ్రామ పంచాయతి ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్‌లు గెలుపోందే అభ్యర్థులకు అవకాశాలు ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలస్తుంది.బీఆర్ఎస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు గెలుపోందే అభ్యర్థుల వేటల్లో ఉన్నట్లు సమాచారం. బీజేపీ నాయకులు కూడ అభ్యర్థుల కోసం సిద్దం చేస్తున్నారు.ఏది ఏ మైన పెద్దేముల్ మండలంలో 37 గ్రామ పంచాయతీలకు అధిక స్థానాలు గెలుపోందాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కృషి చేస్లున్నట్లు తెలస్తుంది.కాగ పెద్దేముల్ మండలంలో మాత్రం రాజకీయ వేడి రోజు రోజుకు జోరందుకుంది.

## నూతన వధూవరులను

# ఆశీర్వదించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 26)

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ కాసుల బాలరాజు కూతురి వివాహం బుధవారం ఓ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంబడి గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కందాడి శ్రీకాంత్ రెడ్డి,వంగా వెంకట్ రెడ్డి, భూమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా తుంకి రమేష్ జన్మదిన వేడుకలు



**శామీర్ పేట,మేజర్ న్యూస్(నవంబర్26)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ జన్మదిన వేడుకలు బుధవారం అలియాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని తుంకి రమేష్ శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రమేష్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ కార్యకర్తల అభిమానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆయన రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మేడ్చల్ జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయకులు గుర్రం బస్వా రెడ్డి, టి ఆర్ రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పరిశుభ్రత మన బాధ్యత

● దమ్మాయిగూడ లక్ష్మీనగర్ కాలనీ ప్రవేశ ద్వారం ప్రారంభం ● ముఖ్య అతిథిగా కమిషనర్ నూకల వెంకట్ రెడ్డి



**కీసర,మేజర్ న్యూస్,(నవంబర్ 26):** కాలనీ పరిశుభ్రతగా ఉంచడం అందరి బాద్యతనే విషయం ఎవ్వరు మారువద్దని దమ్మాయిగూడ గూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీవాసులకు కమిషనర్ నూకల వెంకట్ రెడ్డి సూచించారు. లక్ష్మి నగర్ కాలనీలో గత 15 రోజుల నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను మున్సిపాలిటీ సిబ్బంది సమర్ధవంతంగా నిర్వహించారు. కాలనీలోని ప్రతి వీధి, ప్రతి మూలను పరిశుభ్రంగా మార్చి ఎక్కడా చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా తీర్చిదిద్దారు. అదనంగా, కాలనీలో ఉన్న రెండు ట్రాన్స్ఫార్మర్లకు అవసరమైన ఫినిషింగ్ పనులతో పాటు పరిసర ప్రాంతాలను క్లీన్ చేయడం ద్వారా పూర్తి ఆకర్షణీయంగా మార్చారు. మొత్తం కాలనీని ఒక నూతన కాలనీలా తీర్చిదిద్దడంతో దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాలనీ వాసుల మనన్నలు పొందుతుంది. ఇందులో భాగంగా బుధవారం శ్రీ లక్ష్మీ నగర్ కాలనీవాసుల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ప్రవేశ ద్వారం (ఆర్చ్)ను మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సంయుక్తంగా ఘనంగా ప్రారంభించారు. మున్సిపాలిటీ చేపట్టిన శుభ్రత కార్యక్రమాలు మరియు కాలనీ అభివృద్ధి చర్యలపై స్థానిక నివాసితులు సంతృప్తి వ్యక్తం చేస్తూ మున్సిపాలిటీకి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని మున్సిపల్ కమిషనర్ దానికి కాలనీవాసులు సైతం సిబ్బందికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, అసోసియేషన్ సభ్యులు, కాలనీ నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



సూర్య
10
గురువారం
27 నవంబర్

# కాలనీలలో అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరిలో నూతనంగా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హనుమాన్ వ్యాయామశాల వద్ద రూ 10 లక్షలు రూపాయలతో పార్క్, బోరెవెల్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం శివపురికాలనీలో వేస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు 70 మీటర్ల మేర భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టాలని కోరగా, స్పందించిన కార్పొరేటర్ ఆ పనులు చేపట్టాలని సంబంధిత అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహె చ్ఎంసీ ఏఈ నవీన్, వాటర్ వర్క్స్ రాంచందర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే నర్సంపల్లి సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తా

▶▶ పదవులతో నిమిత్తం లేకుండ దశాబ్దాల కాలంగా నర్సంపల్లి గ్రామంచాయతి అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి తమ కుటుంబం పాటుపడుతున్నది

▶▶ 2025 సాధారణ ఎన్నికల్లో తనను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా : నర్సంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలువనున్న నేనావత్ జ్యోతిబాలునాయక్



మాడ్గుల, మేజర్న్యూస్ (నవంబర్ 26):మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామ పంచాయతి సమ గ్రాభివృద్ధికి తమ కుటుంబం దశాబ్దాల కాలంగా పదవులతో నిమిత్తం లేకుండ నిస్వా ర్థంగా కృషి చేస్తున్నట్లు లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు, మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నేత నేనావత్ బాలునాయక్ సతీమణి నేనావత్ జ్యోతి తెలిపారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం అనంతరం పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తమ గ్రామపంచాయతి పరిధిలోని నర్సంపల్లి, చెట్లగుట్టతాండ, చౌటకుంటతాండ, జాల్వంపుతాండల ప్రజలు కనీస మౌళిక వసతులకు నోచుకోక ఇబ్బందులు పడడం జరిగిందని, ప్రస్తుతం తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మారుమూల గ్రామాలు, గిరిజన తాండాల సమగ్రాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని ఆమె వివరించారు. 2025 సాధారణ ఎన్నికల్లో నర్సంపల్లి గ్రామపంచాయతి ఎస్టీ మహిళకు రిజర్వ్ అయిన నేపథ్యంలో బుధవారం తన భర్త ఎల్హెచ్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బాలునాయక్తో కలిసి ఆమె మాట్లాడుతూ నర్సంపల్లి గ్రామంచాయతి ప్రజలు తనను ఆధరించి ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్రెడ్డి, పార్టీ శ్రేణుల సహకారంతో తమ గ్రామపంచాయతి పరిధిలోని గిరిజన తాండలతో పాటు నర్సంపల్లిని సమస్యలు లని జి.పిగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు : ఎన్నికల అధికారి, ఎంపీడీవో కుసుమ మాధురి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 26) ఆమనగల్లు మండలంలో రెండో విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముమ్మర ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో, ఎన్నికల అధికారి కుసుమ మాధురి చెప్పారు. బుధవారం ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో నామినేషన్ల స్వీకరణకు ఆకుతోటపల్లి, పోలేపల్లి, ఆమనగల్లు, కోనాపూర్ గ్రామాలను నాలుగు క్లస్టర్ లుగా విభజించినట్లు వివరించారు. అందులో భాగంగా ఆకుతోటపల్లి క్లస్టర్ లో ఆకుతోటపల్లి, శెట్టిపల్లి, పోలేపల్లి గ్రామ పంచాయతీలు, పోలేపల్లి లో పోలేపల్లి, కొత్త కుంట తండా, సింగంపల్లి, చెన్నంపల్లి, ఆమనగల్లు ఎంఆర్సి భవనంలో మంగళపల్లి, చింతలపల్లి, మేడిగడ్డ, శంకర్ కొండ తండాలు, కోనాపూర్ క్లస్టర్ లో కోనాపూర్, సీతారాం నగర్ తండా, రాంనుంతల గ్రామపంచాయతీ ల నామినేషన్లు స్వీకరించ నున్నట్లు ఆమె చెప్పారు. ఎన్నికల నిర్వహణకు మండలాన్ని రెండు జోన్లుగా, 6 యూనిట్లు గా విభజించి మొదటి జోన్ కు పంచాయతీరాజ్ ఏఈ అభిషేక్, రెండవ జోన్ కు ఏవో శ్రీనివాస్ గౌడ్ ను అధికారులు గా నియమించినట్లు ఆమె తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం విభజించిన ఆరు రూట్ల లో జిపిఓ లు మనీలా, సురేందర్, శంకరయ్య, బుచ్చయ్య, శివకుమార్, రమేష్ లను నియమించినట్లు ఆమె పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం బుధవారం ఎంపీడీవో కార్యాలయానికి 149 పోలింగ్ బాక్సులు చేరినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

# నందిగామ మండలంలో పంచాయతి ఎన్నికల సందడి

▶▶ మండలంలో 19 జి.పిల సర్పంచ్లు, 170 వార్డు సభ్యుల స్థానాలకు నేటి నుండి నామినేషన్ల దాఖలు

▶▶ ఎంపిడిఓ సుమతి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



నందిగామ, మేజర్న్యూస్ (నవంబర్ 26): నందిగామ మండలంలో గ్రామపంచాయతి ఎన్నికల సందడి మొదలైంది. మండలంలో 19 గ్రామపంచాయతిలు, 170 వార్డులు ఉండగా వాటిలో ఎస్టీ జనరల్కు 01, ఎస్సీ జనరల్కు 2 స్థానాలు, ఎస్సీ మహిళకు 01, బీసి జనరల్కు 3, బీసి మహిళకు 3 స్థానాలు రిజర్వ్ అయ్యాయి. అదేవిధంగా జనరల్ కేటగిరిలో 5 జనరల్కు, 4 స్థానాలు జనరల్ మహిళకు రిజర్వ్ అయ్యాయి. కాగా తెలంగాణలో మూడు విడతల్లో జరుగనున్న 2వ సాధారణ ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలో మొదటి ఫేజ్లోనే గ్రామపంచాయతి సర్పంచ్లు, వార్డుసభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనుండగా గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈనేపథ్యంలో నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమతి ఆధ్వర్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతిలలో తమకు కేటాయించబడ్డ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించేలా మండల ఎంపిడిఓ, సహాయ ఎన్నికల అధికారిణి సుమతి దిశానిర్ధేశం చేశారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 8 ఏళ్ల బాలుడికి కిడ్నీ నిండా రాళ్లు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇటీవలి కాలంలో చిన్న పిల్లల్లో, ఇంకా చెప్పాలంటే చివరకు నవజాత శిశువుల్లో కూడా కిడ్నీ రాళ్ల సమస్య కనిపిస్తోంది. ప్రధానంగా కొంత పెద్ద పిల్లలు తగినంత నీళ్లు తాగకపోవడం, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారాలు తీసుకోవడం లాంటివి ఇందుకు కారణాలవుతున్నాయి. మరీ చిన్నపిల్లల్లో అయితే మెటబాలిక్ కారణాల వల్ల కిడ్నీల్లో రాళ్లు ఏర్పడుతున్నాయి. ఆహారపు అలవాట్లలో మార్పులు, ఊబకాయం, పర్యావరణ కారణాల వల్ల కూడా ఇవి ఏర్పడుతున్నాయి. ఆహారంలో ఉప్పు వాడకం, తీపి పానీయాలు తగ్గించాలి.

## బిఆర్ఎస్ పార్టీ సుల్తాన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రాజీనామా

**- పార్టీలో క్రమశిక్షణ లేకుండా పోయింది - యాటకారి వెంకటేష్ ముదిరాజ్ - సర్పంచ్ బరిలో ఉంటానని స్పష్టం**



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) : సుల్తాన్ పల్లి గ్రామ బీఆర్ఎస్ కమిటీ అధ్యక్ష పదవికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ఆ పార్టీ అధ్యక్షులు యాటకారి వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పార్టీలో లోపించిన క్రమశిక్షణపై ముఖ్య నాయకులతో కలిసి బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలో క్రమశిక్షణ లేని కారణంగా బిఆర్ఎస్ పార్టీ సుల్తాన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామంలో పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఒక్కరే సర్పంచ్ పదవికి పోటీలో నిలబడాలని పలుమార్లు మాట్లాడినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమశిక్షణ లేని పార్టీలో తాను తన తో పాటు ఉన్న నాయకులు నిలబడడం కష్టమేనని అందుకే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అంకితభావంతో పార్టీలో పని చేసిన తనకు గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాల వల్ల ప్రజలలో ఆదరణ ఉందన్నారు.

సర్పంచ్ బరిలో ఉంటా

బిఆర్ఎస్ పార్టీ పదవికి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన తాను సర్పంచి పదవిలో ఏ పార్టీ మద్దతు లేకుండా బరిలో ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాటకారి సుధాకర్ ముదిరాజ్ , యాటకారి నర్సింహా ముదిరాజ్ , కుమ్మరి నర్సింహా , యాటకారి అక్షయ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు గ్రామములో నాగుల విగ్రహ ప్రతిష్ట



జిల్లేడు-. చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:26): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో రెండు రోజుల నుండి నాగుల విగ్రహ ప్రతిష్ట చేశారు. ప్రతిష్ట కార్యక్రమం పురోహితులు నరేశ్, కుమార్, అశోక్, రఘు వారి చేతుల మీదుగా ప్రతిష్ట చేశారని ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఈ విగ్రహాలు, మిగతా కర్చులు మిదిగడ్డ శ్రీనివాస్, మాధవి లకు గ్రామ పెద్దలు సన్మానం చేశారు. నేడు సుబ్రమణ్య స్వామి షష్టి రోజును పురస్కరించుకొని నాగుల విగ్రహాలు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పడ కంటి వెంకటేష్, బెక్కెం శశిధర్, మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మిదిగడ్డ బాబు రావు, మాసుల సత్యాయా, మండల కాంగ్రెస్ పార్టీ కిషన్ మూర్ఛ ఉపాధ్యక్షుడు ఏళ్ళేశ్వర్, పొట్టి బాల్ చంద్రయ్య, నవీన్ పటేల్, కిష్టయ్య, ప్రకాశ్, ప్రభు, మహేశ్, వెంకటేశ్, రాజన్న, బాలయ్య, రఘు, సాయిలు, బాలు తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అవసరం

- శానిటేషన్ ఇన్స్పెక్టర్ సాయిరాజ్
- పోచారం పరిధిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పర్యవేక్షణ



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 26) :** పట్టణ పరిశుభ్రతను మెరుగుపరచడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని శానిటరీ ఇన్స్పెక్టర్ సాయిరాజ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని జోడిమెట్ల, నారపల్లి, చౌదరిగూడ ప్రాంతాల్లో బుధవారం నిర్వహించిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. చెత్త సేకరణ, వీధుల శుభ్రత, డ్రైనేజీ క్లీనింగ్, డంపింగ్ పాయింట్ల నిర్వహణ వంటి అంశాలను ఆయన ప్రత్యక్షంగా సమీక్షించారు. శానిటేషన్ సిబ్బందితో మాట్లాడిన సాయిరాజ్ పనుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని, చెత్త బండ్లు సమయానికి కాలనీలకు చేరుకోవాలని సూచించారు. చెత్త పేరుకుపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం శుభ్రంగా ఉండాలంటే ప్రజలు ముందుకు రావాలని అన్నారు. ఇంటి నుంచి వచ్చే తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ వాహనానికే ఇవ్వాలని తెలిపారు. ఇళ్ల వద్దా, రోడ్లపైనా చెత్త పారేయడం మానుకోవాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం వస్తుందని పేర్కొన్నారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను మరింత వేగవంతం చేసి అన్ని వార్డుల్లో పరిశుభ్రత ప్రమాణాలను పెంపొందించేలా చర్యలు చేపడతామని సాయిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సూపర్వైజర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

# పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**మేడ్చల్ మేజర్ న్యూస్ నవంబర్ 26**



ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డు కార్యాలయాల్లో విద్యుత్ వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. విలువైన విద్యుత్ వృధా అవుతున్న పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా వీధి దీపాలు పట్టపగటిల వెలగడంతో మున్సిపల్ అధికారుల యొక్క నిర్లక్ష్యణా ధోరణి స్పష్టంగా కనిపిస్తుందని, మున్సిపల్ అధికారుల, విద్యుత్ అధికారుల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. మండలంలోని చాలా గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతున్నాయి పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వేలాది యూనిట్లు విద్యుత్ వృధా అవుతుందని ఫలితంగా మండలంలోని మున్సిపాలిటీలోని గ్రామాలలో విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని, తద్వారా విద్యుత్ శాఖ తీవ్రంగా నష్టపోతుందని, వీధి దీపాల కోసం ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసి ఆన్ ఆఫ్ స్విచ్ లను ఏర్పాటు చేశారు కానీ అయినా సమస్య పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరా కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న మాత్రం విద్యుత్ ఆదా చేయవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు. మున్సిపాలిటీలోని గ్రామాలలో రాత్రిపూట వీధి దీపాలు ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి కానీ సంబంధిత సిబ్బంది అలా చేయడం లేదు. వాడు ఆఫీసర్లు కూడా వార్డు పరిధిలోని క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడంతో, గ్రామాల్లోని సమస్యలు తెలియడం లేదని వీధి దీపాలతో పాటు ఇతర సమస్యలు కూడా వారు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీధి దీపాలు నిరంతరం వెలగడంతో గ్రామాల్లో వేల రూపాయల్లో విద్యుత్ బిల్లులు వస్తున్నాయని కావున మున్సిపల్ అధికారులు స్పందించి ఇకనైనా వీధి దీపాలును పగటిపూట ఆఫ్ చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

**సురేష్ ఎల్లంపేట మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్:-** ఎల్లంపేట మున్సిపాలిటీ కొత్తగా ఏర్పడింది వీధి దీపాలు కొన్ని గ్రామాల్లో పగటిపూట కూడా వెలుగుతున్నాయని ఫిర్యాదు మా వరకు వచ్చింది. సంబంధిత సమస్యను తొందర్లోనే పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాము

**మౌలాలి మేడ్చల్ విద్యుత్ రూరల్ ఏ ఈ:-** వీధి దీపాల అంశం మున్సిపల్ అధికారులకు సంబంధించిన విషయం. మున్సిపల్ అధికారులకు ప్రతి గ్రామంలో బిగించమని తెలియజేస్తాము.

## సిద్దన్నమడుగుతండాల్లో సర్పంచ్ ఏకగ్రీవానికి

# సిద్ధం అవుతున్న నాయకులు



పెద్దేముల్ మండల సిద్దన్నమడుగుతండాల్లో మాట్లాడుతున్న ఇరు పార్టీల నాయకులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 26)**: గ్రామ పంచాయతి ఎన్నికల నగార మోగడంతో తండాలు, గ్రామాలల్లో రాజకీయ వేడి జోరందుకుంది. పలు గ్రామాలల్లో సర్పంచ్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకోటానికి సిద్ధం కాగ, మరి కోన్ని గ్రామాలల్లో ఎన్నికల బరిలో పలు పార్టీల నాయకులు సిద్ధం అవుతున్నారు. బుదవారం పెద్దేముల్ మండల సిద్దన్నమడుగుతండాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దలతో కలసి సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు సర్పంచ్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకోడానికి సిద్ధం అయ్యారు. గ్రామాలల్లో సమావేశాలు నిర్వహించారు. కాగ మరికొంత మంది నాయకులు ఎన్నికలను సిద్ధం అవుతున్నట్లు సమాచారం. అదేవిదంగా ఓంలానాయక్ తండాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సర్పంచ్ ఎన్నికలను సిద్ధం అయ్యారు. గ్రామాలల్లో నాయకులతో సమావేశాలు కూడ నిర్వహించినట్లు సమాచారం. ఏది ఏమైన అధికారి పార్టీ కాంగ్రెస్‌కు తండాలల్లో బలమైన పోటి కనబడుతుంది. తట్టెపల్లి జైరాంతడాల్లో కూడ కాంగ్రెస్- బీఆర్ఎస్ మధ్య గట్టి పోటి కనబడుతుంది. పలు పార్టీల నాయకులు అభ్యర్థుల వేటల్లో ఉన్నారు. గతంలో కంటే ఈ ఎన్నికలు గట్టి పోటి కనబడుతుంది.



తండాలల్లో ఎన్నికల సందడి

## ఎన్యూమరేటర్లకు శిక్షణ తరగతులు..



**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 26):** మండల స్థాయి సమన్వయ సంఘం పరిధిలో ఎన్యూమరేటర్లకు బుధవారం నాడు మోమిన్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం ఘనంక అధికారి సందీప్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రతి ఐదేళ్లకొకసారి చిన్న తరహా నీటి వనరుల గణన 2 వేల హెక్టార్ల లోపు ఆయకట్టు గల వనరుల గణన చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న 7 చిన్న తరహా సాగునీటి నీటి వనరుల గణన ఎలాంటి పేపర్ ఉపయోగించకుండా స్మార్ట్ ఫోన్ లోని యాప్ ద్వారా పూర్తిగా డిజిటల్ పద్ధతిన నిర్వహించడం జరుగుతుందన్నారు. డేటా ఎంట్రీ, స్క్రూటీని తదితర పనులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు తహసిల్దార్ ఆఫీస్‌లో పనిచేస్తున్న జిపిఓలు, డిఆర్‌డిఓలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఎన్యూమరేటర్లుగా తీసుకొని గణనా పూర్తి చేయాల్సి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రవీంద ర్, ఎంపీడీఓ సృజన సాహిత్య మరియు వికారాబాద్ డిస్ట్రిక్ట్ స్టాటిస్టికల్ ఆఫీస ర్ రాఘవేందర్ రెడ్డి మరియు వికారాబాద్ ASO మురళి, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి బలమైన శక్తి

- ప్రిన్సిపల్ రెహానా
- సంస్కృతి స్కూల్లో రాజ్యాంగ దినోత్సవం



**చేవెళ్ల,మేజర్ న్యూస్ (నవంబర్ 26)**: రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి బలమైన స్థిరస్థంభం అని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రెహానా పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ పామెన వార్డులోని సంస్కృతి స్కూల్లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెహనా మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దూరదృష్టితో రూపొందించిన భారత రాజ్యాంగం సమాన హక్కులు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సోదరభావానికి పునాది వేసిందని తెలిపారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ రూపకల్పన ప్రక్రియ జరిగి మూడేళ్ళ పూర్తై 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందన్నారు. పౌర హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా పాటించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని రెహనా విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో పౌర జాగృతి పెంపొందించే లక్ష్యంతో చట్టపాలన, సమాజంలో బాధ్యతాయుత ప్రవర్తన, దేశ ఆస్తుల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలను ప్రసంగాలకు ఆహ్వానించి, రాజ్యాంగ దినోత్సవం నేపథ్యంపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేసేలా అవకాశం కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పంచాయతి భవనాలు త్వరలో పూర్తి చేయాలి

### - పంచాయతి రాజ్ ఏఈ వినోద్‌కుమార్



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 26)**: పెద్దేముల్ వ ం ఒ డ లా ని మంజురైన నూతన పంచాయతీ భవన పనులు వేగవంతం చేసి త్వరలో పూర్తి చేయాలని పెద్దేముల్ మండల పంచాయతి రాజ్ ఏఈ వినోద్‌కుమార్ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల సిద్దన్న మడుగుతండాల్లో నూతనంగా నిర్మాణం జరుగుతున్న పంచాయతి భవనం పనులను ఏఈ వినోద్‌కుమార్ పరిశీలించారు. పెద్దేముల్ మండలంలో మంబాపూర్, ఊరేంటితండా, సిద్దన్నమడుగుతాండ గ్రామాలకు నూతన గ్రామ పంచాయతి భవనాలు, ఇందూరు, బండపల్లి, రచ్చకట్టతండాలకు నూతన అంగన్‌వాడీ భవనాలు మంజురయ్యాయని ఏఈ తెలియచేశారు. ఓ పంచాయతి భవనంకు రూ. 20లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో భవనాలు మంజురయ్యయన్నారు. వచ్చె ఏడాది పిబ్రవరి వరకు అన్ని గ్రామాలల్లో గ్రామ పంచాయతి భవనాలతో పాటు అంగన్‌వాడీ భవనాలు పూర్తి చేయాలని తెలియచేశారు. పనుల్లో నాణ్యత లేక పోతే బిల్లులు నిలపివేయడం జరుగుతుందన్నారు.

## అనువర్తిత గణితంలో శ్రీనివాసరెడ్డికి పీహెచ్‌డి

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. న్యూటోనియన్ కాని ద్రవాలలో వేడి, ద్రవ్యరాశి బదిలీ ప్రవాహ సమస్యల సంఖ్యా విశ్లేషణపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవర్ధన్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి అధ్యయనం వివిధ ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో ముఖ్యమైన అనువర్తనాలను కలిగి ఉన్న న్యూటోనియన్ కాని ద్రవాల సంక్లిష్ట ప్రవర్తనపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మైలురాయి అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం యొక్క దృఢమైన నిబద్ధతను ప్రస్ఫుటిస్తోందన్నారు.

# ఈనెల 29న దీక్షాదివస్ విజయవంతం చేయాలి

### రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




శంషాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 26) : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 29న దీక్షాదివస్ సన్నాహక సమావేశం శంషాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కార్తీక్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేటీఆర్ చేసిన దీక్ష అత్యంత కీలకమని అన్నారు. ఈనెల 29న దీక్ష దివస్ శంషాబాద్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించబోతున్నాం అందరు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర విడదీయలేనిదని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెస్తున్న తప్పులను ప్రజల్లో ఎండగట్టి స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ మద్దత్తు దళారులను గెలిపించుకోవాలని అందుకు ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కదంతొక్కాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్

### ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దక్షిణాసియా లోనే అతిపెద్ద పౌల్ట్రీ ఈవెంట్ ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ప్రారంబించారు. నవంబర్ 25 నుంచి మూడు రోజులపాటు హైటెక్స్ లో నిర్వహిస్తున్నట్టు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది. గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఎగ్జిబిషన్ కు హాజరు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, పౌల్ట్రీ ఎగ్జిబిషన్ ముఖ్యంగా యువతకు ఉద్యోగాలు లేని సమయంలో ఇలాంటి పౌల్ట్రీ ఎగ్జిబిషన్ నిర్వహించడం ద్వారా ఔత్సాహికులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని, భవిష్యత్లో పౌల్ట్రీ పరిశ్రమకు మంచి ఆదరణ లభిస్తుందని గుడ్లు, చికెన్ ఉత్పత్తిలో తెలంగాణ ముందు వరుసలో ఉందని అన్నారు. పౌల్ట్రీ రైతులు ఉపయోగపడే అధునాతన టెక్నాలజీ నీ ఉపయోగించి తక్కువ సమయంలో శ్రమ లేకుండా వాడే విధంగా దాన మిషన్లు , గుడ్లను తీసుకోవడం ఉపయోగించే అదునిక పరికరాలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయి ఈ అవకాశాన్ని యువత అందిపుచుకోవాలని అన్నారు.
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయం వ్యవసాయేతర పరిశ్రమలకు ఎంతో ప్రాధాన్యం కల్పిస్తున్నారు. ఫార్మా, సీడ్, వ్యవసాయ రంగంలో తెలంగాణ దేశంలో ముందు వరుసలో ఉండాలనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ, వికసిత్ భారత్ దిశగా, స్థిరమైన పౌల్ట్రీ భవిష్యత్తుకు దారితీస్తూ 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో ను "వన్ నేషన్ వన్ ఎక్స్పో" అనే దూరదృష్టి ఉన్న థీమ్ కింద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 25న నోవోటెల్ లో నాలెడ్జ్ డే తో ఈ ఈవెంట్ మొదలైందని దీనికి ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ ఎగ్జిబిషన్లో 1,500కి పైగా ప్రతినిధులు, 7కు పైగా అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటారు,సస్టైనబుల్ ఫీడ్ సొల్యూషన్స్, ఆటోమేషన్ ,పౌల్ట్రీ వ్యాధులు, ఎరువుల నిర్వహణ, భవిష్యత్ ఉద్యోగావకాశాలు వంటి ముఖ్యమైన అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం భారతదేశం గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానం బ్రాయిలర్ మాంస ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉంది అన్నారు. మాంసం ఉత్పత్తిలో ప్రతి సంవత్సరం 8 నుంచి 10% వృద్ధి చెందుతుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.1.35 లక్షల కోట్లకు పైగా తోడ్పడుతూ, పోషకాహారం, గ్రామీణాభివృద్ధి, ఉద్యోగావకాశాల పెరుగుదలకు కీలకంగా ఉందని అన్నారు. వికసిత్ భారత్ దిశగా, భారత పౌల్ట్రీ రంగం గొప్పతనాన్ని ప్రపంచానికి ప్రదర్శించాలనే సంకల్పంతో ఐపీఇఎంఏ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ కు 50 దేశాల నుంచి 500కిపైగా ఎగ్జిబిటర్స్, 40,000 కుపైగా సందర్శకులు పాల్గొంటారని తెలిపారు. 35,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆధునిక ఎగ్జిబిషన్ స్పేస్‌లో బ్రీడింగ్, హాచరీ ఆటోమేషన్, ఫీడ్ మిల్లింగ్, వెటర్నరీ ప్రొడక్ట్స్, హౌసింగ్, సస్టైనబుల్ ప్రాక్టీసెస్ వంటి తాజా ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ ఇండియా ట్రెజరర్ శ్రీకాంత్, చక్రధర్ రావు, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కె. మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వి. నరసింహారెడ్డి, దేశ విదేశాలనుండి పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.

## 46 వ జీవోను రద్దు చేయాలి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగం ఉద్దేశించిన సామాజిక న్యాయం కు వ్యతిరేకంగా బీసీల హక్కులను కాలరాస్తే సహించేది లేదని పలువురు బీసీ ఉద్యమ నేతలు హెచ్చరించారు.42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి పిలుపు మేరకు ఎల్బీనగర్ లో పలువురు బీసీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం ఎల్బీనగర్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వద్ద భారత రాజ్యాంగ ప్రతులను ప్రదర్శన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దురుద్దేశపూర్వకంగా రిజర్వేషన్లను తక్కువ చేస్తున్నారని ఆరోపించారు.

## డ్రైనేజీ సమస్య ఇన్నాళ్లకు మోక్షం..

### "బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిలిచిపోయిన టెండర్లు పూర్తి - పనులకు శ్రీకారం"



బాలాపూర్, మేజర్ న్యూస్(నవంబర్ 26): గత సంవత్సరం ఏ జెండాలో మొదలైన డ్రైనేజీ సమస్య ఇన్నాళ్లకు మోక్షం అవుతుందని మాజీ కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు.
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24, 25వ డివిజన్లలో గత ఎజెండాలో ఆమోదించిన అభివృద్ధి పనుల కోసం 24వ డివిజన్‌కు రూ.15 లక్షలు, 25వ డివిజన్‌కు రూ.10 లక్షలు, మొత్తం రూ.25 లక్షల నిధులను మాజీ మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే టెండర్ ప్రక్రియ పూర్తికాక నెలలు గడవడంతో అనేకసార్లు పత్రికల్లో ప్రచారం జరిగినా పనులు ప్రారంభం కాలేదు.
స్థానికుల నిరీక్షణకు తెరదించి చివరికి టెండర్లు పూర్తి కాగా, బుధవారం నుంచి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. డ్రైనేజీ సమస్యలు భాధిస్తున్న ప్రజలు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినా గతంలో స్పందన రాలేదని, మాజీ కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే పనులు ప్రారంభమైన విషయం, ఇది విశేషమని మాజీ కార్పొరేటర్లు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఏనుగు రామ్ రెడ్డి, 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముత్యాల లలిత కృష్ణ, పార్టీ కార్యకర్తలు, కాలనీవాసులు, కార్పొరేషన్ సిబ్బంది ప్రతిపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంగూడ గడ్డం ఎంక్లేవ్-అరవింద్ కాలనీ సమస్యలపై పరిశీలన

### "త్వరిత పరిష్కారానికి కృషి చేస్తాం : కాంగ్రెస్ నాయకుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 26):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ గ్రామంలో 6వ, 26వ డివిజన్లలో ఉన్న గడ్డం ఎంక్లేవ్ ఫేజ్%-%1, 2, 3 అలాగే అరవింద్ కాలనీ సమస్యలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ఎఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పర్యటించి పరిశీలించారు.కాలనీ ప్రతినిధులు చేసిన విన్నపం మేరకు రాఘవేందర్ రెడ్డి కాలనీ అంతటా పర్యటించి, పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్ ఆర్, మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ అధికారులకు సమస్యలను వివరించారు. తక్షణ చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..గత పాలకుల నిర్లక్ష్యం వల్లే కాలనీలు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నాయి. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కారం అందించటం మా లక్ష్యం అని రాఘవేందర్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాలనీలోని రహదారులు, డ్రైనేజ్, వీధిదీపాలు తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.
ఈ పర్యటనలో కాంగ్రెస్ నాయకులు అనిల్ రెడ్డి, రాకేష్ రెడ్డి, ఫేజ్%-%1 అధ్యక్షుడు రవి, జనరల్ సెక్రటరీ సుబ్బయ్య, చందు, రాకేష్ రెడ్డి, ఫేజ్%-%2 అధ్యక్షుడు నరసింహ గౌడ్, ట్రెజరర్ నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లచ్చిరెడ్డి, ఫేజ్%-%3 ప్రెసిడెంట్ లింగారెడ్డి, జనరల్ సెక్రటరీ యాదయ్య, అనిల్ రెడ్డి తదితర నాయకులు కాలనీవాసులు శ్రీధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.